# మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డిల దిష్టిబొమ్మ దహనం

- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు దిక్కుమాలిన చర్య
- ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్

**జమ్మికుంట, మార్చి 16 (నినాదం న్యూస్) :** తెలంగాణలో 10 సంవత్సరాల అధికారంలో ఉండి తెలంగాణ అభివృద్ధిని గాలికి వదిలి వేయడం రాష్ట్ర ప్రజలు టిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని అధికారంలో కూర్చొబెట్టారని ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ అన్నారు. 10 సంవత్సరాలు అధికా రంలో ఉండి రాష్ట్రానికి చేసింది టిఆర్ఎస్ పార్టీ ఏమీ లేదని ఆయన అన్నారు. అధికారం కోల్పోవడంతో జీర్ణించుకోలేక కేవలం ఒక సంవత్సరంలోనే ప్రజలు మెచ్చే విధంగా రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ను నిందించడమే లక్ష్యంగా ప్రతిపక్ష నాయకులు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్నా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ మాటలు గాలికి వదిలేసి తన సొంత లాభం కోసం తన కుటుంబాన్ని కాపాడుకోవడం కోసం ఆయన ముఖ్యమంత్రి అయ్యారని ఆయన ఆరోపించారు. మొన్నటి అసెంబ్లీ సమా వేశాలలో దళిత స్పీకర్ పై ఏక వచనంతో సంబోధిస్తూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ పైశాచిక ఆనందం పొందాలని వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ వారి దిష్టిబొమ్మను మండల కేంద్రంలోని చౌరస్తాలో దహనం చేశారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నేతలు ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రభుత్వానికి



సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఇకపై ముఖ్య మంత్రిపై కాంగ్రెస్ పార్టీపై కాంగ్రెస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు ఎవరు చేసినా సహిం చేది లేదని ఇలాంటివి పునరావృతం అయితే ప్రజాక్షేత్రంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివ కుమార్ నాయకులు వీసా రాజయ్య గంగారపు మహేష్ కనుమల్ల సంపత్ మారేపల్లి ప్రశాంత్ కార్ రిం గుల రాజేందర్ తిరుపతి వెంకటేష్ పరమేశ్వర్ రమేష్ రావుల ఎల్లయ్య గోలి కిరణ్ పెరుమాండ్ల రవి వేణు బోధలు మల్లేష్ బొమ్మ శ్రీనివాస్ పెద్ది అబి మల్లారెడ్డి రాజశేఖర్ మహిళా రెడ్డి మల్లయ్య రాజశేఖర్ మల్లారెడ్డి రమేష్ స్వామి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు కోట్లకు ఐపి..?


**కోదాడలో తరచూ సంఘటనలు**

**కోదాడ,మార్చి 15నినాదం:** చిట్టీల పేరుతో, జనం నుంచి డబ్బులు వసూలు చేయడం.. విచ్చలవిడిగా అప్పులు చేయడం.. ఇలా సేకరించిన సొమ్ముతో ఆస్తుల కొనుగోళ్లు, వ్యాపారాలు చేయడం.. అదను చూసి 'ఐపీ' పెట్టేసి భాగస్వాములు, ప్రజల నెత్తిన టోపీ పెట్టేయడం.. ఇలాంటి ఘటనలు కోదాడ లో తరచూ వెలుగుచూస్తున్నాయి.రాజ్యాంగం కల్పించిన 'రక్షణ'.. కొందరికి ఆయుధంగా మారింది. భాగస్వాములు, జనాల నమ్మకమే పెట్టుబడిగా భారీగా కూడబెట్టుకొని, ఆ తర్వాత దివాళా తీశామని కోర్టు తలుపు తట్టడం షరా మామూలుగానే మారింది.ఐపీ.. పదం వింటేనే కోదాడ వ్యాపారుల్లో ఇప్పుడు వణుకు పుడుతోంది. చిట్టీలు వేసిన వారి గుండెల్లో దడ పుట్టిస్తోంది. చిన్నా చితకా పొదుపు చేసిన సొమ్మును ఫైనాన్సుల్లో చిట్టీలు, పెట్టుబడుల రూపంలో పెట్టిన వారిలో కలకలం రేపుతోంది. దివాళా పేరిట టోకరా వేస్తూ కోర్టు నుం చి ఐపీ నోటీసులు పంపుతుండడంతో మార్కెట్లో తీవ్ర అయోమయం, గందర గోళం నెలకొంది. గత రెండేళ్ల కాలంలో కోదాడ పట్టణంతో పాటు మండలాల్లో ఐపీ బాట పట్టి, నమ్మిన వారికి సుమారు రూ. కోట్ల మేర కుచ్చుటోపీ పెట్టారు. పట్టణంలోని వ్యాపారస్తులు, స్కూల్ నిర్వాహకులు, ఫైనాన్స్ నడిపే వారు, తమ హెూదాను ఉపయోగించి కోట్ల రూపాయలు ఐపీ బాట పట్టారు. ఇటీవల కో దాడ రూరల్ ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారి అనంతగిరి రోడ్డులో ఓ ఫాన్సీ స్టోర్ నడిపి. కొంతమందికి మాయమాటలు చెప్పి దాదాపు రూ. 1.40 కోట్లకు పైగా అప్పుగా తీసుకున్నట్లు సమాచారం.ఏళ్లు గడుస్తున్నా తీసుకున్న రుణం చెల్లించకపోవడంతో బాధితులు అతడిని ఒత్తిడికి గురి చేశారు.దీంతో ఐపీ పెట్టి నట్లు సమాచారం. ఈ సంఘటన మరువకముందే పట్టణానికి చెందిన ఓ వ్యక్తి పాన్ డబ్బా దుకాణం నడిపిస్తున్నాడు. గత 20 ఏళ్లుగా దుకాణం నడిపిం చడంతో పాటు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండడంతో అందరూ నమ్మారు. ఇదే క్రమంలో రూ. లక్షల్లో చిట్టీలు నడిపే స్థాయికి వెళ్లాడు.వ్యాపారం రూ. 4 కోట్ల వరకు చేరడంతో ఇటీవల పాట పాడి డబ్బులు ఇస్తానని చెప్పి పలువురికి ఇవ్వ లేదు. అతడు అందుబాటులో లేకపోవడంతోబాధితులు లబోదిబోమంటున్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లా రొయ్యూరు, శంకరాజపెల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు పరామర్శించారు. రొయ్యురు, శంకరాజపెల్లి గ్రామానికి చెందిన గ్రామ కమిటీ అధ్యక్షులు కుర్మా శ్రీను తండ్రి కుర్మా సమ్మయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పెద్దకర్మకు హాజరైన ఆయన ఆ కుటుంబాన్నిపరామర్శించారు. అలాగే శంకరాజపెల్లి గ్రామానికి చెందిన ఆత్కూరు ఎల్లమ్మ మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఏటూరు నాగారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ , కాకులమర్రి ప్రదీప్ రావు, తాడూరి రఘు, జిట్ట ఈశ్వర్, దేవులపల్లి సమ్మయ్య, కూనూరు చిరంజీవి, మెరుగు వెంకటేశ్వర్లు, కొండగుర్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ తరిమి కొట్టడంలో విద్యార్థులు భాగస్వామ్యం అవ్వాలి



**నూతనకల్ మార్చ్ 16 నినాదం న్యూస్:** మండల పరిధిలో మిర్యాల అంగడిలో మదకద్రవ్యాలు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేయా లని సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆదివారం నాడు వినూత్నమైన వేషాదారణతో తిరుగుతూ మదకద్రవ్యాలపై వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచారం చేపట్టారు. అతను యువతను సన్మార్గంలో నడిపించేందుకు ఫ్లెక్సీలో యువత మేలుకో డ్రగ్స్‌ని తరిమేద్దాం విజయం సాధిద్దామని కోరుతూ మైక్‌లో ప్రచారం చేస్తూ అంగడి అంతా చైతన్యం పరుస్తూ కరపత్రాలను పంచుతూ ప్రచారం, ప్రశ్నలతో అవగాహన కల్పిస్తూ అందరికీ అర్థమయ్యేలా వివరించారు.

## హిందువులు బలహీనపడితే దేశం బలహీనపడే అవకాశం ఉంది



**హిందూ ధర్మ జాగరణ ప్రముఖ్ అమర లింగన్న**

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్) :** దేశంలో ఇప్పటికే చాలా ప్రాంతాలలో హిందువులు మతం మారుతున్నారని, హిందూవులు బల హీన పడితే దేశం బలహీనపడే అవకాశం ఉందని తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల హిందూ ధర్మ జాగరణ ప్రముఖ్ అమర లింగన్న అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతవసంతాల ఉత్సవాలను పు రస్కరించుకుని ఇందూర్ నగరంలోని గిరిరాజ్ కళా శాల మైదానంలో నగర ఆర్ఎస్ఎస్ శాఖల సంగమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిందూ ధర్మ జాగరణ ప్రముఖ్ అమర లింగన్న హజరై మా ట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అంటే క్రమశిక్షణకు మారుపేరు అన్నారు. సంఘ్ గురించి తెలుసుకోవాలంటే దాన్ని చూస్తే సరిపోదని ,దీనిపై అవగాహన కలిగి ఉండాలని తల్లిదండ్రులు తమ పిల్లలకు హిందూ సంప్రదాయా లను ఎప్పటికప్పుడు గుర్తు చేయాలని అన్నారు. హిం దూవులు ఆర్ఎస్ఎస్‌పై విమర్శలు చేయడం బాధా కరం అన్నారు. హిందూధర్మం శ్రేష్ఠమైనదిహిందువులు సంఘటితంగా ఉండాలి అన్నారు. లవ్ జిహాద్ లాంటి వాటిని ఎదుర్కోవడానికి మన కుటుంబాలను సమా యాత్తం చేయాలి అనితెలిపారు. జనాభా అస మతు ల్యం దేశానికి పెనుప్రమాదమనిహిందువులు జాగరూకులై ప్రతినిత్యం సంఘశాఖలో భారతమాతను స్మరిస్తూ, దేశం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.

## కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మల దహనం

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్) :** జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మలను ఆదివారం ధర్నాచౌక్‌లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశంలో అసెంబ్లీ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కేటీఆర్ ,జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మలు దగ్ధం చేశామన్నారు. గత పది సంవత్సరాల కాలంలో కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ దళి తులను, గిరిజనులను, బీసీలను అవమానిస్తూనే ముందుకు వెళ్లిందని, ప్రస్తుతం అసెంబ్లీలో కేటీఆర్ బరితెగించి తన ఎమ్మెల్యేలతో కలిసి దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ము న్ముందు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే గుణపాఠం చెప్తామని, దళితులు గిరిజనులు మీ అం తు చూస్తారని హెచ్చరించారు. ఖబడ్దార్ కేటీఆర్ గత 14 నెలలుగా అధికారం పోయిన నుండి కేటీఆర్ మాట్లాడుతున్న మాటలు అందరినీ అవమానించేలా ఉన్నాయని, మీ శాసనసభ్యుడు స్పీకర్‌ను అవమానించి మాట్లాడితే దానిని నువ్వు సమర్థిం చడం అనేది కెసిఆర్ నుండి నీకు వచ్చిన దొర



అహంకారమేనని,రాబోయే కాలంలో దళితులు గిరిజనులు మిమ్మల్ని మరింత పాతాళానికి తొక్కుతారని, వెంటనే స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి దానిని సమర్థించిన కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హంధాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డీ రాజారెడ్డి, ఎన్ ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్ పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు



**కోదాడ/అనంతగిరి,మార్చి 16(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం, పాలవరం గ్రామంలో అంకమ్మ జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏటా ఈ జాతరను గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. తెల్లవారు జామునుండి గ్రామంలో పండగ వాతావరణం కనిపిస్తుంది.మహిళలకు కోలాట పోటీలు ఘనంగా నిర్వహించారు.దూర ప్రాంతాల నుండి బంధువులు,పుట్టింటికి ఆడబిడ్డలు తరలివచ్చి అంకమాంబ జాతరలో పాల్గొంటారు.కోలాటాల నడుమ మహి ళలు బోనాలను ఎత్తుకొని అంకుమాంబ దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లిం చుకుంటారు.గ్రామం పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలని ప్రతి ఒక్కరూ సుఖ సం తోషాలతో ఉండాలని ఆ తల్లిని వేడుకుంటారు.అనంతరం సాయంత్రం సమయంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు సైతం ఏర్పాటు చేస్తారు.ఈ కార్యక్రమంలో దేవా లయ కమిటీ చైర్మన్ మట్టపల్లి నరేష్,మట్టపల్లి రామకోటయ్య, మొక్క కాశి గౌడ్, బెల్లంకొండ పరశురాములు,మట్టపల్లి ప్రభాకర్, రెడ్డిమళ్ల రాజా,ఏడుకొండలు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌వి సోది ముచ్చట్లు : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్) :** సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రైతు బందు ఇవ్వడు, రైతు భరోసా లేదు, సాగు నీరు ఇవ్వకుండా సోది ముచ్చట్లు చెబుతున్నాడని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శిం చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆది వారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆమె పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రం జాన్‌తోఫాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ కు ఉదయం నుంచి రాత్రి వరకు కేసీఆర్ జపం చేస్తున్నాడన్నారు. రోజు రోజుకు కేసీఆర్ బలం పెరుగుతుందని తెలిపారు. స్టేట్ ఫుచర్ రేవంత్ కాదని.. తెలంగాణ హిస్టరీ కేసీఆర్.. తెలం గాణ ఫుచర్ కేసీఆర్ అని తెలిపారు. బీఆర్ఎస్ అం టేనే మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు, ఉద్యోగాలు ఇవ్వకుండా ఉట్టి మాటలతో టైం పాస్ చేస్తున్నారని అన్నారు. గౌరవం అనేది మన ప్రవర్తనను బట్టి ఉం టుందన్నారు. కేసీఆర్ మాట్లాడితే జనం టీవీల ముందు క్యూ కడతారని, రేవంత్ మాట్లాడితే జనం టివిలు మ్యూట్ చేస్తున్నారని తెలిపారు. కెసిఆర్ తో రేవంత్ ఎక్కడా సరిపోరని భవిష్యత్తు మళ్ళీ కేసీఆర్ దే అని అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ గుప్తా, జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే షకీల్ భార్య అయేషా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎంను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి లేదు

- కాంగ్రెస్ నేతలపై నోరు జారితే తాట తీస్తాం
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే రోడ్లపై తిరగనివ్వం
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై మండిపడ్డ పత్తి కృష్ణారెడ్డి

**జమ్మికుంట, మార్చి 16 (నినాదం న్యూస్)** నియోజక వర్గ ప్రజలు ఓట్లు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసి గెలుపొందిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం జమ్మికుంటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలం గాణ ప్రజలు టిఆర్ఎస్‌ను వద్దనుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి అధికారం కట్టబెట్టారని ఆయన అన్నారు. అది జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వానికి అభివృద్ధి విషయంలో సహకరించాల్సింది పోయి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను విమర్శించడమే లక్ష్యంగా సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని ప్రభుత్వాన్ని బదనాం చేయడమే లక్ష్యంగా టిఆర్ఎస్ నేతలు పనిచేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అం దులో భాగంగా దళిత అసెంబ్లీ స్పీకర్ ను అగ్రవర్ణ కులానికి చెందిన ఒక మాజీ మంత్రి ఏకవచనంతో సంబోధించడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి కేవలం కల్వకుంట్ల కుటుంబ సభ్యుల మెప్పు కొరకు నోటికి అడ్డు అదుపు లేకుండా ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని తన పద్ధతి మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలో ఉరికిస్తామని కృష్ణారెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతు రుణమాఫీ సన్న వడ్ల కు బోనస్ నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలు కల్పిస్తూ ప్రజలు మెచ్చే విధంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.



అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సహకరించాల్సిన ప్రతిపక్షం కేవలం విమర్శలు చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని టీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో స్కాములు తప్ప అభివృద్ధి లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఇకపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలను కానీ నాయకులను కానీ విమర్శిస్తే నియోజకవర్గంలో తిరగని వ్వమని ఆయన హెచ్చరించారు. నోరు అదుపులో పెట్టుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురాములు బీసీ సం క్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు ఇల్లంతకుంట మండల మహిళా అధ్యక్షురాలు కోడం రజిత మార్కెట్ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్ మా సుపాటి సూర్య మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మహిళా కాంగ్రెస్ నేతలు స్వప్న కాంగ్రెస్ నాయకులు మద్దమల్ల రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాసటగా నిలిచిన రెక్కల రామక్క ట్రస్ట్ బోర్డు



**ఆళ్లపల్లి మార్చి 16 నినాదం న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిధిలోని బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన కొమరం లాస్య శ్రీ కుటుంబానికి ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో గల పెద్దూరు కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క ట్రస్ట్ వ్యవస్థాపకులు అండగా నిలబడ్డారు. చిన్నారి లాస్య శ్రీ తల్లిదండ్రులు బాలకృష్ణ, లలిత ఇటీవల అనారోగ్యంతో ఐదు సంవత్సరాల క్రితం మృతి చెందడంతో వారికి ఇద్దరు కుమార్తెలు ఒక సంవత్సరం తర్వాత పదో తరగతి చదువుతున్న వారి కుమార్తె ఒకరు కొమరం జోష్న అనారోగ్యంతో గత పది రోజుల క్రితం మృతి చెందడంతో ఒకే కుటుంబంలో వెంట వెంటనే మృతి చెందిన విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కొమరం వంశీయులు అనాథగా మారిన లాస్య శ్రీ కుటుంబానికి మానవతా దృక్పథంతో స్పందించి వారి కుటుంబానికి 26,500 రెక్కల రామక్క ట్రస్ట్ బోర్డు ద్వారా ట్రస్ట్ బోర్డు వ్యవస్థాపకులు చైర్మన్ మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, ఏఈఓ కొమరం లక్ష్మణరావు చేతుల మీదుగా అందజేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ... నిరుపేద కుటుంబంలో జన్మించి నేటి రోజుకి అనాథగా మారిన లాస్య శ్రీ విద్య వ్యవస్థ భవిష్యత్తులో ఉన్నత చదువులకై వారి ఖర్చు అంతా మేమే భరిస్తామని ట్రస్ట్ బోర్డు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొమరం బాలయ్య, ఉపాధ్యాయులు కొమరం సారయ్య, ఉపాధ్యాయులు కొమరం సారయ్య, కొమరం రాంబాబు, మాజీ ఎంపీపీ కొమరం స్వామి, కొమరం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక చారిత్రాత్మక నిర్ణయం

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్) :** భారతదేశ అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకుంటున్న ప్రాముఖ్యతగల సంస్కరణల్లో మరో చారిత్రాత్మకమైన నిర్ణయం "వన్ నేషన్,వన్ ఎలక్షన్" అని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. బీజేపీ ఇందూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక అమలయితే దేశానికి కలిగే ప్రయో జనాలను వివరించారు. సంపద,వ్యయ నియంత్రణ,ప్రతి ఎన్నిక కోసం ఖర్చయ్యే వేల కోట్ల ప్రజా ధనం ఆదా అవుతుందన్నారు. అభివృద్ధి, తరచూ జరిగే ఎన్నికల వల్ల పాలనా పనులు అంతరాయమవకుండా,ప్రభుత్వం అభివృద్ధిపై పూర్తిగా దృష్టి సారించగలదని తెలిపారు. ఎన్నికల కమిషన్‌పై భారం తగ్గింపు , నిరంతర ఎన్నికల నిర్వహణ భారాన్ని తగ్గించడం ద్వారా సమర్థవంతమైన నిర్వహణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ, అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతం ,ఎన్నికల కోడ్ వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోకుండా వేగంగా అమలు చేయగలుగుతామన్నారు. రాజకీయ స్థిరత్వం ,అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగడం వల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ వర్క్ షాప్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారీ,జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాలు పట్టివేత

**చౌటుప్పల్,మార్చి15(నినాదంన్యూస్):** అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. పోలీస్ వాహనం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా విశ్వసనీయమైన సమాచారం మేరకు కోదాడ నుండి హైదరాబాద్‌కు డీసీఎం వాహనంలో అక్రమంగా 17 గోవులను తరలిస్తుండగా పంతంగి టోల్‌ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్నారు. వాహన డ్రైవర్ అమ్జద్‌ను అదుపులోకి తీసుకు న్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అదే విధంగా కొయ్యలగూడెం వద్ద బడా దోస్త్ వాహనంలో అక్రమంగా 10 గోవులను తరలిస్తుండగా పట్టుకు న్నారు. డ్రైవర్ సింహాద్రి అప్పలరాజు, క్లీనర్ సింహాద్రి బాబ్జిలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## తహసిల్దార్‌తో సహా ఏడుగురు 14 రోజుల రిమాండ్




**కోదాడ/మోతే,మార్చి 16 (నినాదం న్యూస్):** రెవిన్యూ శాఖలో సంచలనం రేపిన ఫైల్స్ ట్యాంపరింగ్ వ్యవహారం ఓ కొలిక్కి వచ్చినట్లే కనిపిస్తుంది.మోతె మండల రెవిన్యూ ఆఫీస్ లో పహాణిలను టాంపరింగ్ చేసిన కేసులో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సిరియస్ గా ఫోకస్ చేయడంతో గత కొంత కాలంగా లోతైన విచారణ కొనసాగుతుంది.ఈ కేసులో ఇప్పటికే సస్పెండ్ అయిన తహశీల్దార్,ఇద్దరు ఆర్ ఐ లు, కంప్యూటర్ ఆపరేటర్, మీ సేవా నిర్వాహకులతో సహా మొత్తం ఏడుగురిని ఆదివారం జడ్జి ముందు ప్రవేశపెట్టారు. జిల్లా జడ్జి వీరికి 14 రోజుల రిమాండ్ ను విధించారు. వివ రాల్లోకి వెళ్లగా సూర్యాపేట జిల్లా మోతె మండల రెవెన్యూ కార్యాలయంలో పహాని రికార్డులు తారుమారు చేసి 11 మంది రైతులకు 27 ఎకరాల భూమిని అక్రమంగా పట్టా చేశారు.ఈ అక్రమంపై పోలీసులు పలు రకాలుగా విచారణ చేశారు. ప్రస్తుత ఎమ్మార్వో బాషాపక శ్రీకాంత్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు..నేరస్థులుగా 21 మందిని గుర్తించారు ఇందులో నిబంధనలకు విరుద్ధంగా పట్టా చేయించుకున్న రైతులు 11 మంది ఉండగా.అదే కార్యాలయంలో గతంలో పని చేసిన తహశీల్దార్ సంఘమిత్రను (ఎ%1)మొదటి నిందితురాలుగా ,ప్రస్తుత ఆర్ ఐ లుగా పని చేస్తూ పట్టుబడ్డ మన్సూర్ అలీ(ఎ3) మూడవ నిందితుడిగా,నిర్మలదేవిని(ఎ4) నాలుగవ నింధితురాలుగా అదే కార్యాలయంలో గతంలో కంప్యూటర్ ఆపరేటర్గా పని చెందిన నాగరాజు,(ఎ5)ఐదవ నిందితుడిగా,మండల కేంద్రంలో మీసేవ నిర్వాకుడు అండెం మల్లేష్(ఎ6 )ఆరవ నిందితుడిగా,రావిపాడ్ గ్రామంలో జిరాక్స్ సెంటర్ నిర్వాకుడు కోట స్టాలిన్ ను(ఎ7 )ఏడవ నిందితుడిగా గుర్తించారు. అదుపులో ఉన్న ఏడుగురిని మాత్రమే రిమాండ్ చేయగా మిగతా14 మంది పరారీలో ఉన్నట్లుగా పోలీసులు తెలిపారు... రెవెన్యూ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ కేసు సంచలనంగా మారింది.

## కార్మికులకు కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ సహాయం

**- జిల్లా సహాయ కార్మిక అధికారి బి.వేణుగోపాల్**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (నినాదం న్యూస్)** అసంఘటిత రంగాల్లో పనిచేస్తూ ఈశ్రామ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకొని ప్రమాదవశాత్తు శాశ్వత అంగవైకల్యం పొందిన కార్మికులకు కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ఎక్స్గ్రేషియా అందిస్తుందని వనపర్తి జిల్లా సహాయ కార్మిక అధికారి బి.వేణుగోపాల్ తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద 26.8.2021 నుండి 31. 5.2022 మధ్య ఈశ్రామ్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని 01.02.2022 లోపు ప్రమాదవశాత్తు చనిపోయిన లేక శాశ్వత అంగవైకల్యం పొందిన అసంఘటిత రంగ కార్మికుల నామినీలకు, కార్మికులకు ఎక్స్గ్రేషియా కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన చెప్పారు. మరణించిన కార్మికుల నామినీలకు రూ. 2లక్షలు, అంగవైకల్యం పొందిన కార్మికులకు రూ. 1లక్ష రూపాయలు అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలోని అర్హులైన అసంఘటిత రంగ కార్మికులు దరఖాస్తులు సమర్పించుటకు 31.03.2025 వరకు పొడిగించడం జరిగిందని ఆయన చెప్పారు. అర్హులైన వారు దరఖాస్తు తో పాటు మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఎఫ్ఐఆర్, పంచనామా, పోస్టుమార్టం రిపోర్టు, నామిని బ్యాంక్ అకౌంట్ వివరాలు జతపరిచి జిల్లా సహాయ కార్మిక అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్ 214, ఐడిఓసి కాంప్లెక్స్, మర్రి కుంట వనపర్తిలో 28.03.2025 సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని ఆయన కోరారు. ఇతర వివరములకు 9182709483, 9030575939, టోల్ ఫ్రీ నెంబర్ 4434 నంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

